వడ్డీరేట్ల కోతకు వేళాయె..!

రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్ల తగ్గింపునకు అవకాశం

జూన్‌కల్లా రెపోరేటు అర శాతం తగ్గొచ్చన్న అంచనాలు

న్యూఢిల్లీ, జనవరి 3: ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను తగ్గించే వీలుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. దీంతో రాబోయే మూడు ద్రవ్యసమీక్షలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. జూన్‌కల్లా రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) తగ్గవచ్చని అమెరికాకు చెందిన బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జెఫ్రీస్ చెప్తున్నది. దీంతో ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ నెలల్లో ఆర్బీఐ జరిపే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంటున్నది.

రెండేండ్ల తర్వాత..

దాదాపు రెండేండ్లుగా రెపో, రివర్స్ రెపో వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగానే ఉంచుతున్నది. 2023 ఫిబ్రవరిలో చివరిసారిగా వడ్డీరేట్లను సెంట్రల్ బ్యాంక్ సవరించింది. రెపోరేటును గరిష్ఠంగా 6.5 శాతానికి తీసుకెళ్లింది. ఇక అప్పట్నుంచి అది అక్కడే ఉంటున్నది. కరోనా సమయంలో దిగాలుపడిన దేశ జీడీపీని ఉత్సాహపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపునకు అంతే స్థాయిలో పెంచుకుంటూపోయింది. ఇప్పటికీ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిని మించే నమోదవుతుండటంతో వరుస ద్రవ్యసమీక్షలను వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే ముగిస్తూ వచ్చేశారు. అయితే ఇప్పుడు వడ్డీరేట్ల కోతకు వేళైందన్న అభిప్రాయాలు అంతటా వినిపిస్తున్నాయి. పైగా ఆర్బీఐకి కొత్త గవర్నర్‌గా శక్తికాంత దాస్ స్థానంలో సంజయ్ మల్హోత్రా రావడం, ఫిబ్రవరి ద్రవ్యసమీక్ష ఆయన ఆధ్వర్యంలోనే జరుగుతుండటం కూడా ఈసారి మీటింగ్‌పై సహజంగానే అంచనాలు పెరిగాయి.

సంకేతాలకు తగ్గట్టుగానే..

గత నెల డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యసమీక్షలోనే దాస్.. ఆర్బీఐ ఇన్నాళ్లూ అవలంబిస్తూ వస్తున్న కఠిన ద్రవ్య వైఖరికి గుడ్‌బై చెప్పిందన్న సంకేతాలిచ్చారు. ఇకపై న్యూట్రల్ పాలసీ ఉంటుందని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో ద్రవ్యోల్బణం, జీడీపీల ఆధారంగా వడ్డీరేట్ల పెంపు, తగ్గింపులుంటాయని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్ఠ స్థాయిల్లోనే ఉండటంతో ఇక తగ్గింపు తప్ప, పెంపునకు ఆస్కారం లేదన్న వాదనలు న్నాయి. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో కోతలేనన్న అంచనాల్ని వేస్తున్నారు. అదీగాక నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు గత సమీక్షలోనే తగ్గించారు. ఫలితంగా ఈసారి రెపోరేటు కోతలుండవచ్చని అంటున్నారు.

ఆటో, రియల్టీ ఒత్తిళ్లు

వడ్డీరేట్లను తగ్గించాలని వాహన, నిర్మాణ రంగాల నుంచి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిళ్లు గతకొంతకాలంగా పెరుగుతున్నాయి. ఈఎంఐల భారంతో రుణగ్రహీతలు, అధిక వడ్డీల భయంతో కొనుగోలుదారులు ఆందోళనలో ఉన్నారని ఆయా రంగాలు చెప్తున్నాయి. ఇక దేశ జీడీపీ వృద్ధిరేటుపై అనుమానాలు పెరుగుతున్న నేపథ్యంలో వడ్డీరేట్లు తగ్గితే ఆయా రంగాలను ప్రోత్సహించినట్టు అవుతుందని ప్రభుత్వ పెద్దలు సైతం భావిస్తున్నారు. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్ల కోతలకే వీలుందన్న అభిప్రాయాలున్నాయి. పైగా ఇబ్బందుల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల వృద్ధికీ వడ్డీరేట్లు కలిసొస్తాయని చెప్తున్నారు. మొత్తానికి కొత్త గవర్నర్ అధ్యక్షతన కూర్చునే ద్రవ్య విధాన కమిటీ ఏం నిర్ణయిస్తుందోనన్న టెన్షన్ నెలకొన్నది.

కరిగిపోతున్న విదేశీ నిల్వలు

ముంబై, జనవరి 3: విదేశీ నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. గత నెల చివరినాటికి భారత్‌లో విదేశీ మారకం నిల్వలు 4.112 బిలియన్ డాలర్లు తరిగిపోయి 640.279 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 8.478 బిలియన్ డాలర్లు తగ్గి 644.391 బిలియన్ డాలర్లకు పడిపోయిన విషయం తెలిసిందే. విదేశీ కరెన్సీ రూపంలోవున్న ఆస్తుల విలువ 4.641 బిలియన్ డాలర్లు తగ్గి 551.921 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కానీ, పసిడి రిజర్వులు మాత్రం 541 మిలియన్ డాలర్లు ఎగబాకి 66.268 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

MYTHRI THEATRES విమల్ 70 ఎంఎం ఏ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ | MYTHRI THEATRES మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI THEATRES జగదాంబ - ఘట్‌కేసర్

SVC శ్రీలక్ష్మి ఏ/సి - కర్మన్‌ఘాట్ | సాయిరామ్ - మల్కాజ్‌గిరి | విజేత ఏ/సి - బోరబండ | ఆరాధన ఏ/సి - తార్నాక
శ్రీకృష్ణ 70 ఏ/సి - ఉప్పల్ | అలంకార్ - లంగర్‌హౌస్ | రామకృష్ణ 35 ఏ/సి - అబిడ్స్ | సెన్సేషన్ - ఖైరతాబాద్
శాంతి 70 - నారాయణగూడ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | BR హైటెక్ - మాదాపూర్ | స్వప్న 35 - కాటేదాన్
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి | సంపూర్ణ - వనస్థలిపురం | VLS శ్రీదేవి - చిలకలగూడ | సాయిపూజ - సూరారం
అర్జున్ ఏ/సి - కూకట్‌పల్లి | రంగ ఏ/సి - జీడిమెట్ల | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ | గణేష్ ఏ/సి - శంషాబాద్
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ | నర్తకి ఏ/సి - అల్వాల్ | జ్యోతి ఏ/సి - ఆర్.సి.పురం | శ్రీప్రేమ ఏ/సి - తుక్కుగూడ
SVC శివశక్తి ఏ/సి - కాప్రా | SVC సంగీత ఏ/సి - ఆర్.సి.పురం | ముకుంద్ ఏ/సి - మేడ్చల్ | సంతోష్ ఏ/సి - ఇబ్రహీంపట్నం
గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ | సాయిరంగ - మియాపూర్ | తారకరామ ఏ/సి - కాచిగూడ | లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ASIAN శివగంగ ఏ/సి - గడ్డిన్నారం
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR PRISM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | షా కాంప్లెక్స్ ఏ/సి - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | ఎం.జె.ఆర్ - నారపల్లి | సినీప్లానెట్ - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | INOX అశోక ఏ/సి - వై.జంక్షన్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | ఎఎఎ - అమీర్‌పేట్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | Cinépolis సుధ ఏ/సి - శాలిబండ | AMB ఎఎంబి - గచ్చిబౌలి | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | Cinépolis టిఎన్ఆర్ ఏ/సి - కొంపల్లి | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
AMR ఎఎంఆర్ - మౌలాలి | జెపి ఏ/సి - చందానగర్

జెమిని ఏ/సి - వరంగల్ | లలిత 70 ఏ/సి - ఇల్లందు | ఏషియన్ నటరాజ్ - సిరిసిల్ల | MYTHRI వెంకటేశ్వర - దేవరకొండ | నటరాజ్ ఏ/సి - ఆదిలాబాద్ | MYTHRI యాదగిరి - గజ్వేల్
పివిఆర్ యస్2 - వరంగల్ | బాలాజీ ఏ/సి - సత్తుపల్లి | MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల ఏ/సి - సూర్యాపేట్ | SVC జెమిని - మంచిర్యాల | మహేశ్వరి - జహీరాబాద్
రామ్/లక్ష్మణ్ కాంప్లెక్స్ - వరంగల్ | మమత ఏ/సి - కరీంనగర్ | MYTHRI శ్రీనివాస - వనపర్తి | వెంకటేశ్వర - మిర్యాలగూడ | వెంకటేశ్వర - మంచిర్యాల | మహేశ్వరి - సదాశివపేట్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | SVC ప్రతిమా - కరీంనగర్ | MYTHRI పార్థసారధి - కల్వకుర్తి | విట్రోస్ ఏ/సి - మిర్యాలగూడ | కమల ఏ/సి - భైంసా | నటరాజ్ ఏ/సి - సంగారెడ్డి
అశోక ఏ/సి - హన్మకొండ | శ్రీనివాస ఏ/సి - కరీంనగర్ | MYTHRI మనోహర్ - నారాయణపేట్ | సుజన ఏ/సి - చిట్యాల్ | శ్రీనివాస - మంచిర్యాల | శ్రీనివాస ఏ/సి - సిద్దిపేట
జయశ్రీ ఏ/సి - నర్సంపేట్ | ఏషియన్ ప్యారడైజ్ - కరీంనగర్ | SVC వెంకటేశ్వర - గద్వాల | రామకృష్ణ ఏ/సి - నకిరేకల్ | తిరుమల ఏ/సి - నిర్మల్ | శాంతమహల్ - తాండూర్
భవాని ఏ/సి- కాజీపేట్ | శ్రీనివాస - గోదావరిఖని | పరమేశ్వర - షాద్‌నగర్ | సాయిబాబా - హుజూర్‌నగర్ | లక్ష్మి ఏ/సి - కానాపూర్ | సాయిబాబా - శంకరంపల్లి
కాకతీయ ఏ/సి - పరకాల | లక్ష్మి 70 ఏ/సి - మెట్‌పల్లి | SVC నటరాజ్ - నల్గొండ | SVC దేవి - నిజామాబాద్ | మహానంద - లక్సెట్టిపేట్ | శైలజా ఏ/సి - వికారాబాద్
SVC సూర్య - మహబూబాబాద్ | సీతారామ - మణుగూర్ | శ్రీదేవి ఏ/సి - కొత్తకోట | పివిఆర్ వేణు - నిజామాబాద్ | వెంకటరామ - సిర్పూర్‌కాగజ్‌నగర్ | భవాని ఏ/సి - పరిగి
SVC కృష్ణ ఏ/సి - జనగాం | అన్నపూర్ణ - హుజూరాబాద్ | శ్రీరమణ - నాగర్‌కర్నూల్ | ఉషాప్రసాద్ - నిజామాబాద్ | మహేశ్వరి - కొత్తగూడెం | మిరజ్ ఏ/సి - రాయచూర్
ఏషియన్ సాయిరామ్ - ఖమ్మం | అన్నపూర్ణ ఏ/సి - జమ్మికుంట | శివసాయి ఏ/సి - ఐజ | వి.శాంతి ఏ/సి - కామారెడ్డి | రామకృష్ణ ఏ/సి - బెల్లంపల్లి | చంద్రహాస్ - గంగావతి
వెంకటేశ్వర ఏ/సి - పాల్వంచ | సంగీత 70 ఏ/సి - పెద్దపల్లి | రంగ 70 ఏ/సి - కొదాడ | అలంకార్ ఏ/సి - సూర్యపేట్ | సాయిదత్త ఏ/సి - మెదక్ | సంగమేశ్వర - సిద్దనూరు
శాంతి ఏ/సి - మధిర | VLS శ్రీరామ - జగిత్యాల | శ్రీనివాస ఏ/సి - చౌటుప్పల్ | పివిఆర్ జెఆర్ - ఆర్మూర్
లక్ష్మి 70 ఏ/సి - కల్లూరు
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వీఐ వార్షిక ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ డాటా

న్యూఢిల్లీ, జనవరి 3: ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా(వీఐ) తన కస్టమర్లకు శుభవార్తను అందించింది. వార్షిక రీచార్జి ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్ల కింద అన్‌లిమిటెడ్ డాటాను అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం వరకు అందుకోవచ్చునని తెలిపింది. రూ.3,599, రూ.3,699, రూ.3,799 ప్రీ-పెయిడ్ ప్లాన్లలో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు అన్‌లిమిటెడ్ డాటాతోపాటు మిగతా సమయంలో రోజువారి 2జీబీ డాటాను కూడా పొందవచ్చునని తెలిపింది. ఈ ప్రత్యేక ప్యాక్‌లు మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కేరళ, బెంగాల్, పంజాబ్, హర్యానా సర్కిళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, సమీప భవిష్యత్తులో మిగతా సర్కిళ్లలో కూడా ఈ ప్లాన్‌ను ప్రవేశపెట్టనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

రాష్ట్రంలో బ్లాక్ చైన్ సిటీ నిర్మాణం

- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో బ్లాక్ చైన్ సిటీని ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలనే విషయంపై సంబంధిత వర్గాలు, నిపుణులతో సంప్రదింపులు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో సెంటిలియన్ నెట్‌వర్క్స్ అండ్ హెచ్‌సీ రోబోటిక్స్ కొత్త క్యాంపస్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీలో నిర్మించనున్న ఏఐ యూనివర్సిటీకి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ప్రత్యేకంగా క్వాంటం కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను కూడా ప్రారంభిస్తామని వివరించారు.

ఎస్బీఐ సరికొత్త డిపాజిట్లు

- హర్ ఘర్ లఖ్‌పతి, ప్యాట్రాన్స్ ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 3: డిపాజిట్‌దారులను ఆకర్షించేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రెండు సరికొత్త డిపాజిట్ పథకాలను పరిచయం చేసింది. హర్ ఘర్ లఖ్‌పతి, ప్యాట్రాన్స్ పేరిట వీటిని ప్రారంభించినట్టు శుక్రవారం బ్యాంక్ ప్రకటించింది. ఖాతాదారుల ఆర్థిక అవసరాలు ఇంకా సౌకర్యవంతంగా తీరేలా, మరింత విలువతో ఈ నయా స్కీములను రూపొందించింది.

హర్ ఘర్ లఖ్‌పతి

ఇదో ప్రీ-కాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ పథకం. లక్ష రూపాయలు, ఆపై మొత్తాలను కస్టమర్లకు అందించేలా ఈ స్కీమును డిజైన్ చేసినట్టు ఓ ప్రకటనలో ఎస్బీఐ స్పష్టం చేసింది. ఈ డిపాజిట్‌తో కస్టమర్ల ఆర్థిక లక్ష్యాలు సులభంగా తీరుతాయని, ఆర్థిక ప్రణాళిక-పొదుపు మరింత ప్రభావవంతంగా ఉంటాయన్నది. ఎఫ్‌డీపై అమల్లో ఉన్న వడ్డీరేట్లే దీనికీ ఉంటాయి. ప్రస్తుతం ఏడాదికిపైగా కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై 6.80 శాతం, రెండేండ్లకుపైగా కాలపరిమితి ఎఫ్‌డీపై 7 శాతం, 3-5 ఏండ్ల ఎఫ్‌డీలపై 6.75 శాతం, 5-10 ఏండ్ల ఎఫ్‌డీలపై 6.5 శాతం వడ్డీరేట్లున్నాయి. రికరింగ్ డిపాజిట్ల కనీస కాల పరిమితి సంవత్సరం. గరిష్ఠం 10 ఏండ్లు.

ప్యాట్రాన్స్

80 ఏండ్లు, ఆపై వయసు కలిగినవారి కోసం ఈ పథకాన్ని ఎస్బీఐ ప్రత్యేకంగా తీసుకొచ్చింది. ఇందులో సీనియర్ సిటిజన్లకు మరింత వడ్డీరేటు లభిస్తుంది. అదనంగా మరో 10 బేసిస్ పాయింట్ల వడ్డీరేటు వర్తిస్తుంది. ప్రస్తుత, కొత్త టర్మ్ డిపాజిట్ కస్టమర్లకు ఈ పథకం అందుబాటులో ఉంటుందని ఎస్బీఐ తెలియజేసింది. ముఖ్యంగా ఎప్పట్నుంచో బ్యాంక్‌తో అనుబంధాన్ని కొనసాగిస్తున్న వృద్ధులకు లాభం చేకూర్చాలనే దీన్ని రూపొందించామని పేర్కొన్నది. కాగా, డిపాజిట్లలో ఎస్బీఐ మార్కెట్ వాటా 23 శాతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రకటించిన ఈ రెండు డిపాజిట్లతో మార్కెట్‌లో మరింత వాటాను అందిపుచ్చుకుంటామన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఎన్ఆర్ఈ, ఎన్ఆర్‌వో ఖాతాలను తెరిచేందుకు ఎన్నారైల కోసం ఓ ట్యాబ్ ఆధారిత ఎండ్-టు-ఎండ్ డిజిటల్ ఆన్-బోర్డింగ్ ప్రక్రియను ఎస్బీఐ ప్రకటించింది. దేశంలోని అన్ని ఎస్బీఐ శాఖల్లో, ఎంపిక చేసిన కొన్ని విదేశీ కార్యాలయాల్లో ఇది అందుబాటులో ఉంటుందని వివరించింది.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న సింగరేణి, ఐఐటీహెచ్ ఉన్నతాధికారులు

ఐఐటీహెచ్‌తో జట్టుకట్టిన సింగరేణి

- గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ: భట్టి

సంగారెడ్డి, జనవరి 3(నమస్తే తెలంగాణ) : తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీలో శుక్రవారం ఇండియా-ఆస్ట్రేలియా క్రిటికల్ మినరల్స్ హబ్ రెండురోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఖనిజ అన్వేషణ, టెక్నాలజీ బదలాయింపులపై సింగరేణి, ఐఐటీ హైదరాబాద్(ఐఐటీ-హెచ్) మధ్య అధికారిక ఒప్పంద కూడా జరిగింది. ఇందుకు సంబంధించి భట్టి విక్రమార్క సమక్షంలో ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. 2030 నాటికి తెలంగాణలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. క్లిష్టమైన ఖనిజాల వెలికితీత కోసం ఇండియా-ఆస్ట్రేలియా కలిసి పనిచేయనుండటం సంతోషంగా ఉన్నదని, రెండు దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఖనిజాల వెలికితీతకు స్థిరమైన మైనింగ్ పద్ధతులను కొనుగోనాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఖనిజాల వెలికితీతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

సంధ్య 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES రాజధాని 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.40,6.20,10.00

SVC సంగీత ఏ/సి - ఆర్.సి.పురం | శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి | సెన్సేషన్ ఏ/సి - ఖైరతాబాద్ | నర్తకి 70 ఏ/సి - అల్వాల్
SVC ఈశ్వర్ ఏ/సి - అత్తాపూర్ | తారకరామ - కాచిగూడ | సుష్మ 70 ఏ/సి - వనస్థలిపురం | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి ఏ/సి - కర్మన్‌ఘాట్ | ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ | భుజంగ 70 ఏ/సి - జీడిమెట్ల | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
SVC శివశక్తి ఏ/సి - కాప్రా | విశ్వనాథ్ ఏ/సి - కూకట్‌పల్లి | వైజయంతి ఏ/సి - నాచారం | లక్ష్మీకళ - మూసాపేట్
SVC గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ | మల్లికార్జున - కూకట్‌పల్లి | సూపర్ 70 ఏ/సి - బాలాపూర్ | గణేష్ 70 ఏ/సి - శంషాబాద్
శ్రీరాములు - మూసాపేట్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | రాజ్యలక్ష్మి 70 ఏ/సి - ఉప్పల్ | ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

వరంగల్ జిల్లా: రాధిక ఏ/సి - వరంగల్ | రామ్ 70 ఏ/సి - వరంగల్ | పివిఆర్‌యస్2 - వరంగల్ | ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | అమృత ఏ/సి - హన్మకొండ | MYTHRI లక్ష్మి - మహబూబాబాద్ | SVC దేవి ఏ/సి - జనగాం | జయ డీలక్స్ - పరకాల | శాంతి 70 ఏ/సి - మర్రిపెడ | బాలాజీ ఏ/సి - ములుగు | సూర్యకళామందిర్ - నెక్కొండ
ఖమ్మం జిల్లా: MYTHRI కెపియస్(ఆదిత్య) - ఖమ్మం | శ్రీతిరుమల ఏ/సి - ఖమ్మం | SVC పూర్ణ ఏ/సి - కొత్తగూడెం | ఉదయ్ భాస్కర్ - భద్రాచలం | కళాంజలి ఏ/సి - ఇల్లందు | శాంతి ఏ/సి - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూర్ | సాయిబాలాజీ - సత్తుపల్లి | బాలాజీ ఏ/సి - దుమ్ముపేట్ | లక్ష్మీశ్రీనివాస ఏ/సి - మధిర | లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట్ | వెంకట్రామ ఏ/సి - తాల్లాడ | సాయిబాలాజీ - నేలకొండపల్లి | శ్రీదుర్గ ఏ/సి - బోనకల్
కరీంనగర్ జిల్లా: MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ | SVC ప్రతిమా - కరీంనగర్ | ముక్తాఎ2శ్రీనివాస - కరీంనగర్ | ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్ | MYTHRI రాజేష్ - గోదావరిఖని | శ్రీరామ ఏ/సి - సుల్తానాబాద్ | యస్ఆర్ సినిమాని - మంథాని | శ్రీనివాస ఏ/సి - జగిత్యాల | సాయికృష్ణ ఏ/సి - మెట్‌పల్లి
నటరాజ్ ఏ/సి - హుజూరాబాద్ | విమల్ 70 ఏ/సి - సిరిసిల్ల | మురళీ డీలక్స్ - జమ్మికుంట | సంగీత ఏ/సి - పెద్దపల్లి | శివరామకృష్ణ - వేములవాడ | లక్ష్మి 70 ఏ/సి - కోరుట్ల
నిజామాబాద్ జిల్లా: SVC విజయ - నిజామాబాద్ | ఉషాప్రసాద్ ఏ/సి - నిజామాబాద్ | పివిఆర్ వేణు - నిజామాబాద్ | పివిఆర్ జెఆర్ ఏ/సి - ఆర్మూర్ | ప్రియ 70 ఏ/సి - కామారెడ్డి | మహేశ్వరి - బాన్సువాడ | వెంకటేశ్వర ఏ/సి - బోధన్
మహబూబ్‌నగర్ జిల్లా: ఎవిడి ఏ/సి - మహబూబ్‌నగర్ | MYTHRI శ్రీనివాస - వనపర్తి | అశోక ఏ/సి - కల్వకుర్తి
MYTHRI మనోహర్ - నారాయణపేట్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC వెంకటేశ్వర - గద్వాల్ | పరమేశ్వరి ఏ/సి - కొత్తకోట | శ్రీమాధవ్ ఏ/సి - ఐజ | రవి ఏ/సి - నాగర్‌కర్నూల్ | సాయిరాం ఏ/సి- అచ్చంపేట్
నల్గొండ జిల్లా: MYTHRI వెంకటేశ్వర - నల్గొండ | ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ | ఏషియన్ శ్రీనివాస - కోదాడ | నవ్య ఏ/సి - సూర్యాపేట్ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | వెంకటేశ్వర ఏ/సి - నకిరేకల్ | వసుంధర ఏ/సి - భువనగిరి | శ్రీనివాస ఏ/సి - హుజూర్‌నగర్ | వెంకటేశ్వర ఏ/సి - వలిగొండ
ఆదిలాబాద్ జిల్లా: మహేశ్వరి ఏ/సి - ఆదిలాబాద్ | వెంకటేశ్వర - మంచిర్యాల | SVC జెమిని - మంచిర్యాల | నారాయణ ఏ/సి - నిర్మల్ | బాలాజీ ఏ/సి - బెల్లంపల్లి | వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
మెదక్ జిల్లా: సినీమ్యాక్స్ 70 ఏ/సి - మెదక్ | రుక్మిణి 70 ఏ/సి - సంగారెడ్డి | ఏషియన్ బాలాజీ - సిద్దిపేట్ | మోహన్ ఏ/సి - జహీరాబాద్ | జ్యోతి ఏ/సి - సదాశివపేట్
రంగారెడ్డి జిల్లా: SVC తిరుమల - తాండూర్ | సినీమ్యాక్స్ - వికారాబాద్ | వెంకటేశ్వర ఏ/సి - చెవేళ్ళ

హిందీ వెర్షన్ (సింగిల్ స్క్రీన్స్)
రామకృష్ణ 70 ఎంఎం ఏ/సి - అబిడ్స్ | మెట్రో 70 ఎంఎం ఏ/సి - బహదూర్‌పుర

తెలుగు & హిందీ వెర్షన్ (మల్టీప్లెక్స్)
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR PRISM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | సినీప్లానెట్ - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి | MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR గలేరియా - పంజాగుట్ట | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎం.జె.ఆర్ - నారపల్లి | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | INOX అశోక ఏ/సి - వై.జంక్షన్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | ఎఎఎ - అమీర్‌పేట్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | Cinépolis సుధ ఏ/సి - శాలిబండ | AMB ఎఎంబి - గచ్చిబౌలి | JP జెపి ఏ/సి - చందానగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | Cinépolis టిఎన్ఆర్ ఏ/సి - కొంపల్లి | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఇక ఎక్కడి నుంచైనా పెన్షన్

- ఏ బ్యాంకు నుంచైనా పొందే వీలు
- పెన్షన్‌దారులకు గుడ్‌న్యూస్
- దేశవ్యాప్తంగా కేంద్రీకృత విధానం
- 68 లక్షల మందికి పైగా లబ్ధి

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న తన ప్రాంతీయ కార్యాలయాల్లో కేంద్రీకృత పెన్షన్ చెల్లింపుల విధానాన్ని(సీపీపీఎస్) అమలు చేసే ప్రక్రియను ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) పూర్తి చేసింది. దీని ద్వారా దేశంలో ఎక్కడి నుంచైనా, ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ పొందేందుకు వీలవుతుంది. సుమారు 56 లక్షల మందికి పైగా పెన్షనర్లకు దీని ద్వారా లబ్ధి చేకూరుతుందని కేంద్ర కార్మిక శాఖ శుక్రవారం ప్రకటించింది. ఇదివరకు ఉన్న డీసెంట్రలైజ్డ్ విధానంలో ఈపీఎఫ్‌వో జోనల్/ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు కలిగి ఉండేవి. దీంతో పింఛన్ ప్రారంభ సమయంలో పింఛన్‌దారులు ధ్రువీకరణ కోసం సంబంధిత బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం ఉండేది. కొత్తగా తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ విధానం వల్ల ఇక ఆ అవసరం ఉండదు. విడుదలైన వెంటనే పెన్షన్ డబ్బు బ్యాంకులో జమ అయిపోతుంది. పెన్షనర్ ఒక ఊరి నుంచి మరో ఊరికి బదిలీ అయినా లేదా ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు కాని ఒక బ్రాంచ్ నుంచి మరో బ్రాంచికి కాని బదిలీ చేసుకున్నపుడు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల(పీపీఓ) అవసరం లేకుండానే దేశవ్యాప్తంగా పెన్షన్ చెల్లింపు జరుగుతుంది. సీపీపీఎస్ విధానం 2025 జనవరి నుంచి అమలు అవుతుందని కార్మిక శాఖ తెలిపింది.

వందే భారత్ స్లీపర్ @ 180 కి.మీ.

ట్రయల్ రన్‌లో గరిష్ఠ వేగం

న్యూఢిల్లీ: వందే భారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. వేగాన్ని అందుకొని మరో మైలురాయి సాధించింది! ఇందుకు సంబంధించి గురువారం రాజస్థాన్‌లో నిర్వహించిన ట్రయల్ రన్ వీడియోను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం ఎక్స్‌లో షేర్ చేశారు. 30 కి.మీ మేర సాగిన ట్రయల్ రన్‌లో రైలు 180 కి.మీ వేగాన్ని అందుకున్నప్పుడు నీళ్లతో నిండుగా ఉన్న గ్లాస్ తొణకకుండా స్థిరంగా ఉన్నట్టు వీడియోలో కనిపించింది. ఈ నెలాఖరు వరకు ట్రయల్ రన్ కొనసాగనుంది. అనంతరం రైల్వే భద్రత కమిషనర్ వాటిని గరిష్ఠ వేగం వద్ద పరీక్షిస్తారు. వందే భారత్ స్లీపర్ తుది పరీక్షలో విజయవంతమైన తర్వాతే వాటిని ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తారు.

యూనియన్ కార్బైడ్ వ్యర్థాల దహనంపై నిరసనలు

- పీతంపూర్‌లో ఇద్దరి ఆత్మాహుతి యత్నం

ధర్(మధ్యప్రదేశ్), జనవరి 3: యూనియన్ కార్బైడ్ నుంచి 337 టన్నుల ప్రమాదకర వ్యర్థాల దహనానికి వ్యతిరేకంగా మధ్యప్రదేశ్‌లోని పీతంపూర్‌లో ఇద్దరు వ్యక్తులు ఆత్మాహుతికి యత్నించడంతో శుక్రవారం పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పీతంపూర్ బచావో సమితి నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న ఇద్దరు వ్యక్తులు తమ శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో అక్కడే ఉన్న తోటి ఆందోళనకారులు, పోలీసులు వెంటనే మంటలను ఆర్పివేశారు. వారిద్దరినీ వెంటనే దవాఖానకు తరలించారు. 1984 డిసెంబర్ 2-3 మధ్య రాత్రి భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ పెస్టిసైడ్ ఫ్యాక్టరీలో మెథైల్ ఐసోసైనేట్(ఎంఐసి) అనే విషవాయువు లీకై 5,479 మంది మరణించగా కొన్ని వేల మంది భయంకరమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడ్డారు. శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాలను నిర్మూలించేందుకు 337 టన్నుల వ్యర్థాలను కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి పీతంపూర్‌కు ప్రభుత్వం తరలించింది. తమ పట్టణంలో వీటిని దహనం చేయడానికి వీల్లేదని, ఇది తమ ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్యని ఆగ్రహిస్తూ పీతంపూర్ బచావో సమితి పేరిట ఆందోళనకారులు నిరసనలు చేపట్టారు.

మణిపూర్ ఎస్పీ కార్యాలయంపై మూక దాడి

ఇంఫాల్: మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంపై శుక్రవారం మూక దాడి జరిగింది. దుండగులు రాళ్లు, ఇతర వస్తువులను కార్యాలయంపైకి విసిరారు. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. తూర్పు ఇంఫాల్ జిల్లా సరిహద్దుల్లోని సైబోల్ గ్రామం నుంచి కేంద్ర భద్రతా దళాలను ఉపసంహరింపజేయడంలో ఎస్పీ విఫలమయ్యారని ఈ దాడికి పాల్పడిన వారు ఆరోపించారు.